వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
బుధవారం 23 సెప్టెంబరు 2026

## భైంసాలో ఘనంగా ప్రారంభమైన గణేష్ నిమజ్జనోత్సవం

### ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో కలిసి తొలి గణేష్ నిమజ్జనం చేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 22: భైంసా పట్టణంలో గణేష్ నిమజ్జనోత్సవం ఘనంగా ప్రారంభమైంది. గడ్డెన్న వాగు ప్రాజెక్టు నిమజ్జన ప్రదేశంలో క్రేన్ సహాయంతో తొలి గణపతిని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్తో కలిసి నిమజ్జనం చేసి ఉత్సవాలను ప్రారంభించారు. నిమజ్జనోత్సవం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మొత్తం 700 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ, 14 మంది డీఎస్పీలు, 18 మంది సీఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. నిమజ్జన శోభాయాత్ర మార్గాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రదేశం, పరిసర ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. 100కు పైగా సీసీ కెమెరాలు, 2 డ్రోన్ల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి, భక్తులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. శోభాయాత్ర సందర్భంగా పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్ భైంసా ఏఎస్పీ సాయి కుమార్, ఐపీఎస్, భైంసా అదనపు కలెక్టర్ అజ్మీరా సాకేత్, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రేయ, బబ్లు మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ పారిపెల్లి గంగాధర్ తెలిపారు 14 సంవత్సరాల విభాగంలో జి మానస అయాన్ ధనిష్ మణికంఠ నిశాంత్ హర్షవర్ధన్ సారిక శ్రీరామ్ రమేష్ ప్రణతి 17 సంవత్సరాల విభాగంలో ఎం అవంతిక అమూల్య అర్చన రిషికేష్ రేయాన్ రాము జస్వంత్ హర్షవర్ధన్ రోహిత్ ప్రేమ్ కుమార్ హర్షవర్ధన్ ఎంపికయ్యారు వీరి ఎంపిక పట్ల మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ రవీందర్ మల్లేశం గంగ జమున సత్యనారాయణ తిరుమల వనిత పద్మజ గంగాధర్ శ్రీకాంత్ యాస్మిన్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు



## లైన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

మక్తల్ సెప్టెంబర్ 22 వాయిస్ టుడే ప్రతినిధి: నేడు శాంతినికేతన్ ఉన్నత పాఠశాల యందు గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా లిలయన్ కట్టా వెంకటేష్ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శి లయన్ ఎస్ రమేష్ రావుఎయిట కోశాధికారి లయన్ అంబదాస్ రావు, సీనియర్ సభ్యులు లయన్ జి. జైపాల్ రెడ్డి లయన్ డి.వి చారి మున్సిపల్ కౌన్సిలర్ ీూ.పావని పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి రోహిణి దీక్షిత్ ఉపాధ్యాయ బృందము మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమంపై మండల స్థాయి సమీక్ష

రాయికల్ ( వాయిస్ టుడే ) రాయికల్ మండలంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల పురోగతిపై మండల ప్రత్యేక అధికారి, సీఈఓ గౌతమ్ రెడ్డి అధ్యక్షతన మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు ఇట్టి సందర్భంగా శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, పెండింగ్ పనులు, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్షించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు మండలంలోని ఓహెచ్ఎస్ఆర్‌లను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంతో పాటు తాగునీటి పైప్‌లైన్ లీకేజీలను వెంటనే అరికట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో లోవోల్టేజ్, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల సమస్యలను పరిష్కరించి అవసరమైన చోట డీటీఆర్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య డీవాటరింగ్ పనులను నిరంతరం చేపట్టాలని, టీబీ ముక్త్ భారత్ లో భాగంగా అనుమానితులను గుర్తించి పరీక్షలు నిర్వహించాలని వైద్య శాఖకు సూచించారు. వీఎస్–గ్రామ్–జీ కింద జలసిరి పనులతో పాటు 318 పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.

సెర్ప్ పరిధిలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న వీవో కార్యవర్గాల ఎన్నికలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, వీవో భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామీణ రహదారుల మరమ్మతులు, నిర్వహణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని, గ్రామ పంచాయతీలకు ఆర్టీసీ బస్సు కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.అదేవిధంగా గృహ నిర్మాణ, అటవీ, స్త్రీ–శిశు సంక్షేమ, విద్య, పశుసంవర్ధక శాఖల పనితీరును కూడా సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సీఈఓ గౌతమ్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## 'అమ్మ పేరిట ఒక మొక్క'తో పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం

### ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించా పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్

జహీరాబాద్, వాయిస్ టుడే సెప్టెంబర్22: పర్యావరణ పరిరక్షణతో పాటు జన్మనిచ్చిన తల్లిపై ప్రేమ, గౌరవాన్ని చాటేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమాన్ని కక్కర్వాడ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తల్లి జ్ఞాపకార్థం లేదా గౌరవార్థం ఒక మొక్కను నాటి, దానిని కన్నబిడ్డలా సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్లను పెంచడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణంతో పాటు ప్రాణవాయువును అందించవచ్చని తెలిపారు.



## వినాయక నిమజ్జనం ప్రశాంతం గా జరగాలి

### రౌడీషీట ర్లకు డీఎస్పీ కౌన్సిలింగ్

భద్రాచలం, సెప్టెంబర్ 22 : భద్రాచలం పట్టణంలో వినాయక చవితి నిమజ్జనం ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ యం. అరుణ్ కుమార్ కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టిందని అన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కు మంగళవారం ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. వినాయక చవితి పండుగ సమయంలో ఎలాంటి గొడవలు, ఘర్షణలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, నిబంధనలు ఉల్లంఘించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే వినాయక చవితి వేడుకలను ప్రజలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, వినాయక చవితి నిమజ్జనంలో ప్రజలు మద్యం (ఆల్కహాల్) సేవించి ఊరేగింపులో పాల్గొనవద్దని, అలాగే వినాయక చవితి నిమజ్జనం ఊరేగింపులో ఎవరు కూడా డి జె లు పెట్టవద్దని, ప్రజలు అందరు కూడా పోలీస్ వారికీ సహకరించాలని ఈ సందర్భంగా భద్రాచలం డీఎస్పీ యం. అరుణ్ కుమార్ తెలిపారు.

## తెలంగాణ జర్నలిస్టు జేఏసీ 3 జిల్లాల అధ్యక్షులు, 4 ప్రధాన కార్యదర్శుల నియామకం

### ఉత్తర్వులు జారిచేసిన జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్




నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 22: తెలంగాణ జర్నలిస్టు జేఏసీ నుండి 3 జిల్లాల అధ్యక్షులుగా నియమితులయ్యారు. రాష్ట్ర జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్, ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా నుండి చేరాల రవీందర్, మహబూబబాద్ జిల్లా అధ్యక్షులుగా తక్కళ్లపల్లి శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా మందుల బాలకృష్ణ, అలాగే భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండం నాగరాజు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖాజా గౌస్ ఉద్దీన్, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల సతీష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాయికిని జనార్దన్ లను నియమిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ ఉత్తర్వులు జారీ చేశారు. సమాజ సేవ కోసం అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటూన్న జర్నలిస్టులకు సమతుల్య న్యాయం జరగడం లేదని, అలాగే వివిధ శాఖలకు ఎమ్మెల్సీలు ఉన్నట్లే జర్నలిస్టుల కూడా గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇవ్వాల్సిందేనని చైర్మన్ ఉత్తర్వులో పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై శాసనమండలిలో గళం వీప్పేందుకు గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇచ్చినట్లయితే జర్నలిస్టులకు సమన్వయ న్యాయం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ సాధనే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరూ తెలంగాణ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ లో (జేఏసీలో) చేరాలని పిలుపునిచ్చారు. త్వరలో జరిగే హైదరాబాద్ కేంద్రంగా జర్నలిస్టుల సమరభేరి కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొని మన డిమాండ్లు నెరవేరేవరకు పోరాటం చేయాలని తెలిపారు. మాపై నమ్మకంతో అధ్యక్ష, కార్యదర్శుల బాధ్యతలు అప్పజెప్పిన జేఏసీ చైర్మన్, రాష్ట్ర నాయకత్వానికి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.



## గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

--ప్రశాంతంగా నిమజ్జనానికి అందరూ సహకరించాలి

---ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్–22 వాయిస్ టుడే : సుల్తానాబాద్ పట్టణంలోని ఊర చెరువు వద్ద వినాయక నిమజ్జన కార్యక్రమం ఏర్పాట్లను మంగళవారం రోజున స్థానిక అధికారులు నాయకులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ,

అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్టు చెప్పారు. నిమజ్జన కార్యక్రమం ముగిసే వరకు అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ప్రశాంతంగా ముగిసేలా భక్తులు, యువత అందరూ సహకరించాలని ఆయన కోరారు. నిర్ణీత సమయంలోగా నిమజ్జనం పూర్తి చేయాలని కోరారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా రోడ్లపై, చెరువు కట్ట వద్ద భద్రత పెంచాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్లు, కమిషనర్, సిఐ,ఎస్ఐ, ఎన్పీడీసీఎల్ ఏఈ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం



హుజూర్ నగర్: సెప్టెంబర్, 22 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో మంగళవారం క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో ప్రత్యేక పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగింది శాశ్వత ఆకు పూజకు సహకరించినవారు ములుగు లింగం బాబు ధర్మపత్ని సత్యవతి దంపతులు మరియు కర్నాటి శ్రీనివాస్ పద్మావతి దంపతులు. ఈ కార్యక్రమంలోఆలయ కార్య నిర్వహణ, అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్తలు యరగాని సతీష్ గౌడ్ ప్రార్థన బోయిన గంగయ్య. గూడెపు నాగలింగం. అద్దంకి సంధ్య. పిట్టల గురవయ్య. కస్తల శంకర్. అర్చకులు హరీష్ కుమారా చార్యులు సింగిరెడ్డి సైదులు. పుల్లయ్య చారి. వెంకటయ్య. వెంకటేశ్వర్లు. కనకయ్య. శివరాం. సైదేశ్వరావు. మరియు లక్ష్మి. కవిత. వెంకటమ్మ. పార్వతి. మంగమ్మ. మరియు ఆలయ సిబ్బంది, వై కిరణ్ గౌడ్. వై రమేష్. వై ఉపేందర్. తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఝరాసంగంలో ఘనంగా హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం

### బాల గణపయ్యకు భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికిన హనుమాన్ యూత్ గణేష్ సేన



వాయిస్ టుడే, జహీరాబాద్ సెప్టెంబర్22: ఝరాసంగం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ యూత్ గణేష్ సేన ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన బాల గణపయ్య నిమజ్జన కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గణేష్ మండలి సభ్యులు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిమజ్జనానికి ముందు గణనాథుడికి విశేష పూజలు నిర్వహించి, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం భక్తులు "గణపతి బప్పా మోరియా" అంటూ జయజయధ్వానాల మధ్య విగ్రహాన్ని ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. డప్పు చప్పుళ్లు, భక్తి గీతాలు, నినాదాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మండపం వద్ద ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించినట్లు హనుమాన్ యూత్ గణేష్ మండలి సభ్యులు తెలిపారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన మండలి సభ్యులను గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ నిమజ్జన వేడుక అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ముగిసింది.




## అంబరాన్నంటిన బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి జన్మదిన సంబురాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 22: పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు నిర్మల్: బీజేపీ శాసనసభ పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నిర్మల్‌లో అంబరాన్నంటాయి.

మహేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు రాష్ట్ర నాయకులతో పాటు జిల్లా నలుమూలల నుంచి నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, విద్యార్థులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు ఎమ్మెల్యే కి పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో మరింతగా ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు భారీగా ప్రజలు కార్యకర్తలు, అభిమానులు తరలిరావడంతో నిర్మల్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**